




క్యాతూర్ లిఫ్ట్‌లో అవినీతి కహానీ!

- ఐదేళ్లుగా దోచుకున్న అనధికార కమిటీ
- రూ.కోట్లాది పన్ను వసూలు చేసి.. చేతులెత్తేసిన సభ్యులు
- ఐదేళ్లుగా లెక్కే లేదు.. ఆడిట్ అసలే లేదు.. అకౌంటు జాడే లేదు..
- ఇది క్యాతూరు హరిహరలిఫ్ట్ ఇరిగేషన్-2 పరిస్థితి

అలంపూరుచౌరస్తా, జూలై 21 (ఆంధ్రజ్యోతి): శ్రీహరిహరస్వామి ఎత్తిపోతల పథకం-2లో అవినీతి కహాని రాజ్యమేలుతోంది. సాధారణ దొంగలు జేబులకు కన్నాలు వేస్తే.. ఈ దొంగలు లిఫ్ట్ పేరు చెప్పి పన్ను రూపంలో వసూలైన నగదును దోచేయడం వీరినైజం. రాజకీయ నాయకులు తమ తమ అవసరాలకు దొంగల చేతికి తాళాలు ఇవ్వటంతో రాజమార్గంలో దోచేస్తున్నారు. అలంపూర్ మండలం క్యాతూరు, భీమవరం గ్రామాల పరిధిలోని 3460 ఎకరాల వ్యవసాయ భుములకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ ఎత్తిపోతల పథకాన్ని రుపొందించారు.

ఐదేళ్లుగా లెక్కేలేదు..

సాధారణంగా లిఫ్ట్ ఇరిగేషన్ కమిటీ బాధ్యతలు ఇలా ఉంటాయి. కమిటీ ఎన్నికయ్యాక ప్రతీ ఏడాది ఆడిట్ చేయించి, రైతులకు పన్ను వసూలు, ఖర్చులు, మిగులు చూపించాలి. ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా సాగుతున్నది. వసూళ్లు ఉంటాయి.. కానీ లెక్కల్లేవు.. ఆడిట్ లేదు.. తాజాగా అకౌంటు జాడేలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2019లో అప్పటి ఎమ్మెల్యే సిఫారసుతో గ్రామానికి చెందిన జన్‌పల్లి చంద్రశేఖర్‌రెడ్డిని కమిటీ చైర్మన్‌గా ప్రకటించారు. కానీ అంతకుముందు ఉన్న చైర్మన్ విక్రంసేనా రెడ్డి నుంచి చార్జ్ తీ సుకుని, కమిటీ తీర్మానం చేయించి అకౌంటులో పేరు మార్పు చేసుకోవాల్సి ఉన్నా ఇవేవి లేకుండానే అనాధికారికంగా గద్దెనెక్కి పన్ను వసూలు చేపట్టారు.

ఆ ఏడాది సుమారు 2200 ఎకరాలకు సాగునీరు అందించారు. ఆ తర్వాత వరుస ఏడాదుల్లో, 600, 2500, 2000 ఎకరాల చొప్పున సాగునీరు అందించినట్లు 2022లో అప్పటి కమిటీ చైర్మన్ అని చెప్పుకుంటున్న జన్‌పల్లి చంద్రశేఖర్‌రెడ్డి లిఖితపూర్వకంగా సంబంధిత శాఖకు రాసి ఇచ్చిన లేఖలో పేర్కొన్నారు. వాస్తవానికి అంతకుమించే పన్ను వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ తర్వాత 2023లో అందాజ 2500, 2024లో మరో 2500 ఎకరాలకు ఇలా మొత్తం 5ఏళ్ల పాటు అనాధికారికంగా గద్దెనెక్కిన చైర్మన్ సుమారు 12వేల ఎకరాలకు నీరు పారించరానుకున్నా (గతేడాది ఎకరాకు రూ.1200 కూడా వసూలు చేశారు) ఒక్కొక్క ఎకరాకు వెయ్యి లెక్కేసుకున్న సుమారు రూ.కోటికి పైగా నగదు రూపంలో పన్ను వసూలు అయినట్లు స్పష్టమౌతున్నది.

కానీ ఇందులో ఏ ఒక్క రూపాయి అకౌంటులో జమ కాలేదు సరికదా అసలు అకౌంటే నమోదు చేసుకోకుండానే సుమారు కోటి రూపాయలు కమిటీ జేబుల్లోకి వెళ్లినట్లు తేటతెల్లమవుతున్నది. ఈ అయిదేళ్లతో పాటు అంతకుముందు ఉన్న కమిటీ సభ్యులు కూడా ఒక సీజన్ పాటు నీరందించి సుమారు రూ.22లక్షలు పన్ను వసూలు చేసి నగదు మిగిల్చామని చైర్మన్ చెబుతున్నా ఆడిట్ కానీ, లెక్కపక్కలు కానీ తమకు తెలుపలేదని రైతులు అంటున్నారు. వీరంతా ఎంతమాత్రం వసూలు చేయడం జేబులు నింపుకోవడం తప్ప రైతుల బాగోగులపై దృష్టి పెట్టలేదని తెలుస్తున్నది.



ప్రస్తుత కమిటీ చైర్మన్‌ను తొలగించాలని క్యాతూరు లిఫ్ట్ ముందు నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు(ఫైల్)



ఒక్కరూపాయి కూడా జమ చేయలేదు

రెండవసారి ప్రకటించిన కమిటీలో నన్ను అకౌంటెంట్‌గా నియమించారు. కానీ ఈ అయిదేళ్లలో వసూలు చేసిన పన్ను నగదులో ఒక్కరూపాయి చూపలేదు. జమ చేయలేదు. వాస్తవానికి అకౌంటే చేపట్టలేదు. నిబంధన ప్రకారం అయితే పన్ను రూపంలో వసూలు అయిన ప్రతీపైసాను నాకు ముట్టజెప్పితే ఆ నగదును కమిటీ అకౌంటులో జమ చేయడం, ఖర్చు అయిన ప్రతి రశీదు క్యాషియార్‌కు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ ఇవేవీ జరగలేదు.

- కమలేశ్వర్‌రెడ్డి, ప్రస్తుత కమిటీలో క్యాషియర్

డబ్బంతా మరమ్మతులకే పెట్టాను

2019లో అప్పటి ఎమ్మెల్యే అబ్రహాం నన్ను చైర్మన్‌గా ప్రకటించారు. అప్పటి నుంచి నేనే చైర్మన్‌గా ఉంటూ పన్నులు వసూలు చేస్తున్నాను. వసూలు అయిన ప్రతీపైసా లిఫ్ట్ కోసమే ఖర్చు చేశాను. గతేడాది పైపులు పగిలిపోయిన మాట వాస్తవమే. వేసవికాలంలో మరమ్మతులు చేయిస్తానని మాట ఇచ్చాను.. కానీ అంతలోనే మరమ్మతులు చేయించారు.

- జన్‌పల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ప్రస్తుత కమిటీ చైర్మన్

మహిళలు ఆర్థికంగా

ఎదిగేందుకు ప్రభుత్వం కృషి

- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



మహిళా సంఘాల సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట, జూలై 21 (ఆంధ్రజ్యోతి): మహిళలకు ఆర్టీసీ సోలార్ పాంట్లు, పెట్రోల్ బంక్‌ల నిర్వహణ వంటివి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తూ వారు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నదని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఇందిరా మహిళా శక్తి సంబురాలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1992లో పీవీ నరసింహారావు డ్వాక్రా మహిళా సంఘాలను ప్రవేశపెడితే చంద్రబాబు నాయుడు వెలుగు సంఘాలుగా మహిళలకు చేయుతనందించారన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో డ్వాక్రా సంఘాలుగా మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా కృషి చేస్తున్నదన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మహిళా సంఘాలనే మరిచిపోయారని ఎద్దేవ చేశారు. అచ్చంపేట నియోజకవర్గానికి ఇప్పటి వరకు 3500 ఇళ్లు వచ్చాయని, ప్రత్యేకంగా చెంచుల కోసం 830 ఇళ్లు మంజూరు అయినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు రూ.51కోట్ల వడ్డీ లేని రుణాలను ఇచ్చామని, మరో 500కోట్లు ఇవ్వాలనే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐదేళ్లలో లక్ష కోట్లు ఇవ్వాలని మా ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. 24గంటల్లో రేషన్ కార్డు ఇచ్చేలా కార్యాచరణతో ముందుకెళుతున్నామన్నారు. ఈ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గంలోని 3629 మహిళా సంఘాలకు 4.కోట్ల18లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులు అందజేశారు. డీఆర్‌డీఏ పీడీ ఓబులేష్, ఏపీడీ రాజేశ్వరి, ఆర్డీవో మాధవి, గ్రంథాలయ జిల్లా చైర్మన్ రాజేందర్, నాయకులు మల్లేష్, డీపీఎం చెన్నయ్య, బాషానాయక్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అధికారాన్ని శాసించే శక్తిగా

టీడీపీ నిలుస్తుంది

- రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బక్కని నరసింహులు



సమావేశంలో మాట్లాడుతున్న బక్కని నరసింహులు

వనపర్తి టౌన్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారాన్ని శాసించే శక్తిగా టీడీపీ నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బొలమోని రాములు నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన జరిగి పదకొండేళ్లు పూర్తయినా నేటికీ బీఆర్ఎస్ పార్టీ టీడీపీపై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో అధికారం కోల్పోయి ఏళ్లు కావస్తున్నా ఇంకా టీడీపీపై విషం కక్కుతున్నారని, దీనిని బట్టి టీడీపీ అంటే బీఆర్ఎస్‌కు ఎంత భయమో తెలుస్తుందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో ముందుకు సాగాలన్నదే పార్టీ సిద్ధంతమన్నారు. పదేళ్లు పూర్తయినా నేటికీ సెంటిమెంటుతో పబ్బం గడుపుకోవాలని బీఆర్ఎస్ చూస్తోందన్నారు. ప్రజలను స్వతంత్రులుగా ఎదిగేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. అన్ని రకాల పార్టీ పదవులు, అధికారాన్ని అనుభవించిన నాయకులు పార్టీని వీడారని, కార్యకర్తల బలం మాత్రం తగ్గలేదన్నారు. నాయకులు బొలమోని రాములు, గుమ్మడి అంజిరెడ్డి, దామోదరరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కాగితాల లక్ష్మయ్య, డి.బాలరాజు, కొత్తగొల్ల శంకర్, దస్తగిరి, అవుల శ్రీనివాసులు, చిట్యాల బాలరాజు, చిన్నయ్య యాదవ్, అప్పాయిపల్లి బాలయ్య పాల్గొన్నారు.

గురుకులంలో వైద్య శిబిరం

- పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటదాస్

6



పెద్దకొత్తపల్లి గురుకులంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ఇసుకను బుక్కేస్తున్న అక్రమార్కులు

- దాదాపు 50కిపైగా ట్రాక్టర్లతో 'మన ఊరు మన ఇసుక' వాహనంలో తరలింపు
- చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం
- ఖాళీ అవుతున్న కొమ్ముగుట్ట ప్రాంతం

6



కొమ్ముగుట్ట వద్ద నుంచి టిప్పర్‌లో తరలిపోతున్న ఎర్రమట్టి

సగం మందికే సాయం

- దివ్యాంగుల ఉపకరణాల పంపిణీ ప్రక్రియ ప్రారంభం
- 215 దరఖాస్తులకు 105 ఉపకరణాలు మంజూరు
- నిరాశలో దరఖాస్తుదారులు

వనపర్తి రాజీవ్ చౌరస్తా, జూలై 21 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ఉపకరణాల పంపిణీ కార్యక్రమం కొందరికి ఆశాజనకంగా ఉంటూనే, మరికొందరికి మాత్రం నీరుత్సాహాన్ని కలిగించింది. 2024-25 సంవత్సరానికి గాను దివ్యాంగులకు ఉపకరణాలు అందించేందుకు ప్రభుత్వం ఇది వరకే ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించింది. ఈ నెల 19వ తేదీన ఉపకరణాల మంజూరీ కోసం కలెక్టరేట్‌లో అధికారులు దరఖాస్తులను పరిశీలించారు. కానీ జిల్లా వ్యాప్తంగా 215 మంది దివ్యాంగులు తమ అవసరాలకు తగిన ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకోగా, కేవలం 105 ఉపకరణాలు మాత్రమే మంజూరు అయినట్లు అధికారులు తెలిపారు. దీంతో దరఖాస్తు చేసుకున్న సగం మందికి నిరాశే మిగిలింది.

దరఖాస్తులు 215,ఇచ్చేది 105

జిల్లా వ్యాప్తంగా 215 మంది దివ్యాంగులు దరఖాస్తు చేసుకోగా 105 ఉపకరణాలు మాత్రమే మంజూరయ్యాయి. రెట్రోఫిటడ్ మోటార్ వెహికల్స్ 40 మంజూరు కాగా, వాటికోసం 136 మంది దరఖాస్తు చేసుకున్నారు. బ్యాటరీ వీల్ చైర్‌లు 12 మంజూరు మంజూరు కాగా 14 దరఖాస్తులు, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్స్ 16 మంజూరు కాగా 14 దరఖాస్తులు, బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వాహనం ఒకటి మంజూరు కాగా 20 దరఖాస్తులు, హైబ్రిడ్ వీల్ చైర్‌లు 4 మంజూరు కాగా 8 దరఖాస్తులు, ల్యాప్‌టాప్‌లు 14 మంజూరు కాగా 6 దరఖాస్తులు, 5జీ స్మార్ట్‌ఫోన్‌లు 2 మంజూరు కాగా 5 దరఖాస్తులు, ట్యాబ్‌లు 10 మంజూరు కాగా దీనికోసం ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. కొన్ని విభాగాల్లో దరఖాస్తుల సంఖ్యకు మంజూరీల సంఖ్య అసమతుల్యంగా ఉంది. ఉదాహరణకు, రెట్రోఫిటెడ్ మోటార్ వెహికల్స్ కోసం 136 దరఖాస్తులు రాగా, కేవలం 40 మాత్రమే మంజూరు అయ్యాయి. అదే సమయంలో ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌ల వంటి కొన్ని విభాగాలలో దరఖాస్తుల కంటే ఎక్కువ మంజూరీలు జరిగాయి, ఇది విభాగాల మధ్య అసమానతలను సూచిస్తుంది.

చదువుకు సాయం... ఉపాధికి ఊతం

ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు అందిన ఉపకరణాలు వారి జీవన విధానాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఉదాహరణకు 16 మందికి మంజూరైన మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్స్ దివ్యాంగులకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తాయి. అలాగే 14 ల్యాప్‌టాప్‌లు, 6 ఉన్నత విద్య కోసం ల్యాప్‌టాప్‌లు దివ్యాంగ విద్యార్థులకు డిజిటల్ విద్యా అవకాశాలను అందిస్తాయి. ట్యాబ్‌ల కోసం దరఖాస్తులు లేనప్పటికీ 10 ట్యాబ్‌లు మంజూరు కావడం దివ్యాంగులకు సాంకేతిక సాధనాలను అందించాలనే ప్రభుత్వ ఉద్దేశాన్ని సూచిస్తుంది. దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ వారిపట్ల సానుకూల అడుగు అయినప్పటికీ, ఈ కార్యక్రమం సామర్థ్యం ఇంకా పెంచాల్సిన అవసరం ఉంది. 105 మంది లబ్ధిదారులకు ఉపకరణాలు అందించడం మంచిదే కానీ మరో 110 మంది దరఖాస్తుదారులకు మాత్రం నిరాశే మిగిలింది.



దివ్యాంగుల దరఖాస్తులను పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

అర్హులందరికీ ఉపకరణాలు అందుతాయి



దరఖాస్తుదారుల వైకల్య శాతం, వయస్సు ఆధారంగానే ఉపకరణాల పంపిణీకి ఎంపిక చేస్తాం. మరో 30 దరఖాస్తుల పరిశీలన పెండింగ్లో ఉంది. అది కూడా పూర్తయ్యాక ప్రభుత్వానికి నివేదిక పంపుతాం. ఆ తర్వాత ప్రభుత్వం ఉపకరణాలు అందజేస్తుంది. రానివారు వచ్చే విడతకు దరఖాస్తు చేసుకోవచ్చు.

- సుధారాణి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి

చిరస్థాయిగా నిలిచే ప్రజా కవిత్వం

- ఎమ్మెల్సీ, గోరటి వెంకన్న
- 'రేపటి కాలం' పుస్తకావిష్కరణ

7

దుప్పట్లో దూరిన కొండచిలువ

- పెబ్బేరు మునిసిపాలిటీ 6వ వార్డులో ఘటన

7

నాలుగు ఇళ్లలో చోరీకి యత్నం

- జనం కేకలు వేయడంతో పరారైన దొంగలు

7

స్థానిక సంస్థల ఎన్నికల్లో

సత్తా చాటుదాం

- బీ ఫాంలు వచ్చేది మనకే.. రాకపోయినా బరిలోకి...
- సరితకు ప్రాధాన్యం ఇవ్వకపోతే పార్టీ నష్టపోతుంది
- రాష్ట్ర నాయకత్వంపై ధ్వజమెత్తిన నాయకులు, కార్యకర్తలు
- గద్వాలలో కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

గద్వాల, జూలై 21(ఆంధ్రజ్యోతి) స్థానిక సంస్థల ఎన్నికల్లో సరిత నాయకత్వంలో పెద్ద ఎత్తున అభ్యర్థులను గెలుచుకొని సత్తా చాటుదామని మునిసిపల్ మాజీ చైర్మన్ బీఎస్ కేశవ్, మధుసూదన్‌బాబు, శంకర్, ఇసాక్‌తో పాటు సీనియర్ నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీ-ఫాంలు వచ్చేది మనకేనని, ఒకవేళ రాకపోయినా బరిలో ఉంటామని పునరుద్ఘాటించారు. మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సరితకు ప్రాధాన్యత ఇవ్వకపోతే పార్టీ నష్టపోతుందని హెచ్చరించారు. సోమవారం ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పెద్దలు రాకపోయినా పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

సరితకు అవకాశం రాకుంటే మైదానంలో సభ

సమావేశంలో చివరగా కేశవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సరిత కృషి చేస్తున్నారని, పార్టీ గుర్తించాలని ఆయన సూచించారు. ఒకవేళ పార్టీ, ప్రభుత్వం సరిత నాయకతానిక్ను గుర్తించకపోతే గాంధీభవన్‌కు పాదయాత్ర చేస్తాం.. అవసరమైతే తేరు మైదానంలో పెద్ద సభను నిర్వహిసాస్తమని ఆయన హెచ్చరించారు. నాయకులు బల్గెర నారాయణరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, డీఆర్ శ్రీధర్, ఆనంద్ గౌడ్, లత్తీపురం రాంరెడ్డి, వెంకటస్వామిగౌడ్, మాచర్ల వరలక్ష్మి, కబీర్‌దాస్ నర్సింహులు, కోటేష్, జమ్మిచేడు నాగరాజు, సురేష్ తదితరులుపాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మునిసిపల్ మాజీ చైర్మన్ బీఎస్ కేశవ్

మేము ఓట్లు వేయిస్తే పదవులు వారు అనుభవిస్తారా?

ఈ సందర్భంగా బీఎస్ కేశవ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పార్టీలో వాళ్లు అనుభవిస్తున్న బాధలు, ఇబ్బందులను మొరపెట్టుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేస్తున్నా గుర్తింపులేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం పనిచేసిన మాపై జులుమ్‌తో పాటు అక్రమ కేసులు నమోదు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలలో కూడా వారే లబ్ధి పొందుతున్నారని, ఓట్లు వేయించిన ఓటర్లకు న్యాయం చేయలేకపోతున్నామని వివరించారు. పార్టీకోసం పనిచేసిన సరితకు పార్టీ, ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదన్నారు. బీసీ నాయకత్వాన్ని బలపరుస్తున్న సరిత కోసం పార్టీలో పని చేస్తున్నామని పేర్కొన్నారు.

భవిష్యత్తు సోషలిజానిదే

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

వనపర్తి టౌన్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): పెట్టుబడిదారి సమాజంలో ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో భవిష్యత్తు సోషలిజానిదేనని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో మూడో రోజు కొనసాగిన రాజకీయ శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యుద్ధ ఉన్మాదిగా ఉన్న అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజలంతా చైతన్యవంతులు కావాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అమెరికాకు జూనియర్ భాగస్వామిగా మారాడని మండిపడ్డారు.

అంతకు ముందు కామ్రేడ్ వీఎస్ అచ్చితానందన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, ఎండీ జబ్బార్, డి.బాల్‌రెడ్డి, మండ్ల రాజు, జీఎస్ గోపి, లక్ష్మి, మేకల అంజనేయులు, పరమేశ్వరాచారి, డి.కురుమయ్య, మదన్, ఉమ తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న డీఎస్పీ లింగయ్య

ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

● డీఎస్పీ లింగయ్య

నారాయణపేట, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులకు డీఎస్పీ లింగయ్య సూచించారు. సోమవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఐదు ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి గాను సంబంధిత సీఐ, ఎస్ఐలతో ఫోన్‌లో మాట్లాడి సూచనలు చేశారు. భూతగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీస్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో ఫిర్యాదులను పరిష్కరించుకోవాలన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే తప్పకుండా రశీదు, ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వాలన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ పనిచేస్తుందన్నారు. ప్రజలు అత్యవసర సమయాల్లో 100 డయల్ చేయాలన్నారు.

శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న జనార్దన్

● ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ల్యాబ్ అధ్యక్షుడు జనార్దన్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ల్యాబ్ అధ్యక్షుడు జనార్దన్ అన్నారు. సోమవారం పద్మావతి కాలనీలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన ల్యాబ్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆరు నుంచి పదో తరగతి చదివే వారికి శాస్త్రీయ ఆలోచనలను రేకెత్తించేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులను ఎంపిక చేసి, శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులలో సైన్స్‌పై మక్కువ పెంచేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కలాం వ్యవస్థాపకుడు టీఎస్ శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలు చేసేందుకు ప్రస్తుతం ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో భానుకుమారి, వెంకటేష్‌గౌడ్, రవీందర్‌గౌడ్, క్యాతరి శ్రీనివాస్, కరుణాకర్‌గౌడ్, శోభారాణి, హరీశ్వర్‌రెడ్డి, గోవిందు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

రాజాపూర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): మహబుబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండలం చిన్నరేవల్లి గ్రామనికి చెందిన దాసరిగాని మల్లేష్ అదృశ్యమయ్యాడు. స్థానిక ఎస్ఐ శివానందం తెలిపిన వివరాల ప్రకారం మల్లేష్ ఈ నెల 9న పని నిమిత్తం బయటకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి ఇంటికి రాలేదు. ఆచూకీ దొరకకపోవడంతో భార్య జ్యోతి పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

భూ నిర్వాసితుల

ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

నారాయణపేట టౌన్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): మక్తల్, నారా యణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని ఏడు రోజు లుగా ఆందోళన చేస్తున్నా ప్రభు త్వం స్పందించకపోవడం విడ్డూర మని భూనిర్వాసితుల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, మశ్చందర్‌లు విమర్శించారు. సో మవారం జిల్లా కేంద్రంలోని ము నిసిపల్ పార్కు వద్ద ఏడో రోజు రిలే దీక్షలను వారు ప్రారంభించి, ప్రసంగించారు. ఈనెల 22న గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి, పంచాయతీ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తామని అన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే జూలై 26న తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా ఉంటుందని, 28న కలెక్టరేట్ ముట్టడి చేపడతా మన్నారు. కార్యక్రమంలో జాజాపూర్, సింగారం, భూనిర్వాసితులు, నాయకులు హనుమంతు, లక్ష్మి కాంత్, మల్లప్ప, నారాయణ తదితరులున్నారు.



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న మశ్చందర్



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న మల్‌రెడ్డిపల్లి భూ నిర్వాసితులు

రైతులకు న్యాయమైన

పరిహారం ఇవ్వాలి

● మల్‌రెడ్డిపల్లి గ్రామంలో నిరసన

దామరగిద్ద, జూలై 21 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, మాజీ వైస్ ఎంపీపీ మహేష్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని మల్‌రెడ్డిపల్లి గ్రామంలో మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోతున్న రైతులతో కలిసి ప్లకార్డులతో వారు నిరసన తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు బేసిక్ ధర నిర్ణయించేందుకు కమిషన్ ఏర్పాటుతో పాటు, 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు రామకృష్ణ, మనోహర్, మహేష్, శివశంకర్, రైతులు ఉసేనప్ప, సాయిలు, పెంటప్ప, రాములు, హనుమంతు, రవి, సావిత్రమ్మ, శివలింగమ్మ తదితరులున్నారు.

మిస్ యూ మా..

● జన్మంటూ ఉంటే మళ్లీ పుడతా

● స్టేటస్ పెట్టి కనిపించకుండా పోయిన కృష్ణ మండలం చేగుంట యువకుడు

● రాయచూర్ జిల్లా దేవ సూగూరు వద్ద ఫోన్ స్విచ్ ఆఫ్

కృష్ణ, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : మిస్ యూ మా, జన్మంటూ ఉంటే మళ్లీ పుడతా, మిస్ యూ ఆల్ ఫ్రెండ్స్ అండ్ ఫ్యామిలీ, కృష్ణ రివర్ అంటూ స్టేటస్ పెట్టి ఓ యువకుడు కనిపించకుండా పోయిన సంఘటన సోమవారం చోటుచేసుకున్నది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నారాయణపేట జిల్లా కృష్ణ మండల పరిధిలోని చేగుంట గ్రామానికి చెందిన యువకుడు పరశివ తన అన్నతో కలిసి కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. పరశివ తన అన్న భార్య చెల్లితో ప్రేమలో పడ్డాడు. ఆమెను వివాహం చేసుకుంటానని తల్లిదండ్రులకు చెప్పాడు. దీనికి వారు నిరాకరించారు. బెంగళూరులో ఉన్న పరశివ తన సెల్‌ఫోన్‌ను ఆదివారం రాత్రి 11 గంటలకు స్విచ్‌ఆఫ్ చేశాడు. బెంగళూరు నుంచి రాయచూర్ జిల్లా దేవ సూగూరు చేరుకున్నాడు. సోమవారం తెల్లవారుజామున తన సెల్‌ఫోన్ ఆన్ చేసి తన మనసులో మాటను మిస్ యూ మా, మిస్ యూ ఆల్ ఫ్రెండ్స్ అండ్ ఫ్యామిలీ, కృష్ణ రివర్ అని వాట్సాప్ స్టేటస్‌లో పోస్టు చేసి ఫోన్ స్విచ్‌ఆఫ్ చేశాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు కర్ణాటక సరిహద్దులోని కృష్ణానది పరివాహక గ్రామాలు ముడుమాల్, మురహర్ దొడ్డి, గంజాళిలో వెతికారు. ఆచూకీ తెలియకపోవడంతో బెంగళూరులో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

● ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

● యూటీఎఫ్ కార్యాలయంలో సమావేశం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగ ఉపాధ్యాయులకు రావల్సిన పీఆర్సీని అమలు చేయడంతో పాటు టీచర్ల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని (ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ) యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు చేయనున్నట్లు టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, వెంకటేష్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్, రవీందర్ గౌడ్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహముద్, నవీన్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటి వరకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 5571 ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలన్నారు. పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, ప్రైమరీ పాఠశాలలో ఇద్దరు టీచర్లను నియమించాలని, 40 కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే ఐదు మంది టీచర్లు ఉండేలా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 5 డీఏలలో కనీసం రెండు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలపై పోరాటం చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు 23న చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలిరావాలన్నారు.

గురుకులంలో వైద్య శిబిరం

» పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటదాస్



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటదాస్

పెద్దకొత్తపల్లి, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 21మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. నలుగురికి సాధారణ జ్వరాలు ఉన్నట్లు గుర్తించి మందులను అందజేశారు. శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటదాస్, ఎంఈవో నారాయణస్వామి పరిశీలించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు రాకుండా శుభ్రత పాటించి జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సీహెచ్‌వో శ్రీనివాసులు, ఎంఎల్‌హెచ్‌పీ జ్యోతి, ఏఎన్ఎమ్ దేవకమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్టర్‌పై కేసు నమోదు

నాగర్‌కర్నూల్ క్రైం, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : నిర్లక్ష్యంగా 11కేవీ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఉగ్గ రాములు సోమవారం నాగర్‌కర్నూల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు. వివరాల ప్రకారం.. కోడేరు మండల కేంద్రానికి చెందిన ఉగ్గ రాములు ఈ నెల 17న నాగర్‌కర్నూల్ వచ్చి తిరిగి సొంత గ్రామానికి వెళ్తుండగా పెద్దముద్దునూర్ సమీపంలో 11కేవీ లైన్ వైర్లు లాగుతుండగా వైర్లు తగిలి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. ఈ ఘటనపై సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రెండు బైకులు చోరీ

కొత్తకోట, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : కానాయపల్లి, కొత్తకోటలో రెండు ద్విచక్ర వాహనాలు చోరీకి గురైన సంఘటన వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. కానాయపల్లికి చెందిన మన్యం హోండా షైన్ వాహనం ఆ గ్రామ స్టేజీ వద్ద, కొత్తకోటకు చెందిన సద్దా ఖురేషి పల్సర్ బైక్‌ను రాహుల్ ఆసుపత్రి ఎదురుగా నిలిపిన వాహనాలను గుర్తుతెలియని వ్యక్తులు నకిలీ తాళంతో తీసుకెళ్లారు. బాధితులు ఆదివారం ద్విచక్రవాహనాల కోసం ఆరా తీశారు. బైక్‌ల ఆచూకీ కనబడకపోవడంలో దొంగలు తీసుకెళ్లి ఉంటారని సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసున్నట్లు ఎస్ఐ ఆనంద్ తెలిపారు.

బార్‌లోకి చొరబడి నగదు, మద్యం బాటిళ్ల చోరీ

కల్వకుర్తి, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని జనతా బార్‌లో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. పైకప్పు నుంచి గుర్తు తెలియని వ్యక్తులు లోపలికి చొరబడి రూ.32వేల నగదు, అదేవిధంగా మద్యం బాటిళ్లు, సీసీ కెమెరాలు, హార్డ్ డిస్క్‌లను ఎత్తుకెళ్లారు. ఉదయం బార్ నిర్వాహకులు చోరీ జరిగిందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. బార్‌లో పని చేసే ప్రశాంత్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రం నుంచి క్లూస్ టీం సభ్యులు చేరుకుని పరిశీలించారు.

యువకుడిపై దాడి

నవాబ్‌పేట, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : పాతకక్షలను మనసులో పెట్టుకొని ఓ యువకుడిపై నలుగురు వ్యక్తులు దాడి చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా, నవాబ్‌పేట ఎస్ఐ విక్రం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని దొడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ సోమవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో తన ఇంటి ముందు మురికి కాల్వను శుభ్రం చేస్తూ, కర్రె రాములు అనే వ్యక్తితో మాట్లాడుతున్నాడు. అదే సమయంలో రాములు, శ్రీను, చంద్రుడు, రాజు అనే వ్యక్తులు అతడిపై దాడి చేశారు. సంఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ విక్రం తెలిపారు.

ఇసుకను బుక్కేస్తున్న అక్రమార్కులు

» దాదాపు 50కిపైగా ట్రాక్టర్లతో 'మన ఊరు మన ఇసుక' వాహనంలో తరలింపు

» ఒక్కో ట్రాక్టర్‌కు రెండు ట్రిప్పుల అనుమతితో సాయంత్రం వరకు పది ట్రిప్పులకు పైగా అక్రమంగా తరలింపు

» చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం

» సామాన్యులకు దొరకని మన ఊరు మన వాహనం ఆన్‌లైన్ ఇసుక టోకెన్లు

» ఖాళీ అవుతున్న కొమ్ముగుట్ట ప్రాంతం



గోవిందాయపల్లి సమీపంలో దుందుభీ నదిలో అక్రమంగా ఇసుక తరలించేందుకు ప్రయత్నిస్తున్న కల్వకుర్తి మండలం ఎల్లికట్ట, తోటపల్లి గ్రామాలకు చెందిన వారు (ఫైల్)

తాడూరు, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నిబంధనల ప్రకారం సామాన్యునికి ఇసుక కష్టాలు రానివ్వకూడదని ప్రధాన ఉద్దేశంతోనే అధికారులు ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేయగా అందులో ప్రస్తుతం అక్రమార్కులు ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న వైనం నెలకొంది. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలంలోని ఆకునెల్లికుదురు గ్రామం వద్ద దుందుభీ నదిలో ప్రభుత్వం మన ఊరు మన ఇసుక రీచ్‌కు అనుమతినిచ్చింది. అయితే ఒక ట్రాక్టర్‌కు ప్రభుత్వం నుంచి రెండు ట్రిప్పులు మాత్రమే రోజుకు అనుమతినివ్వగా ఒక్కో ట్రాక్టర్ 8 నుంచి 10ట్రిప్పులకు పైగా అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

మన ఊరు మన వాహనానికి సంబంధించి మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో సాండ్ రీచ్ ఆఫీసర్‌ను పర్యవేక్షణకు పెట్టి ఇసుక తరలింపునకు సంబంధించి పర్యవేక్షణ కోసం పెట్టినప్పటికీ అక్రమార్కులతో చేతులు కలుపుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వైనం నెలకొంటున్నది. దాదాపు ఆకునెల్లికుదురు గ్రామం రీచ్ నుంచి రోజుకు 50ట్రాక్టర్లకు పైగా ఒక్కో ట్రాక్టర్ 5-10ట్రిప్పులకు పైగా ఇసుకను తాడూరు మండల కేంద్రం మీదుగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి తరలిస్తున్నా అధికారులు మాత్రం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇసుక నింపుకుని లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ల వేగాన్ని చూసి రహదారిపై వెళ్తున్న వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికైనా అక్రమంగా తరలిస్తున్న ఇసుకను కట్టడి చేసి అధికారులు చర్యలు తీసుకోకపోతే చూస్తుండగానే దుందుభీ నది ఖాళీ అయ్యే పరిస్థితి నెలకొంటుంది.

● కనుమరుగవుతున్న కొమ్ముగుట్ట



తాడూరు మండల కేంద్ర సమీపంలో ఉన్న కొమ్ముగుట్ట ప్రాంతం

మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయ సమీపంలో మూడు గ్రామాల శివారులో ఉన్న కొమ్ముగుట్ట రానున్న కొద్ది రోజుల్లోనే కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది. రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారు లు ఇచ్చిన అనుమతుల ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లాలో కల్వకుర్తి నుంచి నంద్యాల వెళ్లే నూతన జాతీయ రహదారి 167కే నిర్మాణానికి సంబంధించి మట్టిని తరలించుకునేందుకు సంబంధిత కాంట్రాక్టర్లకు అనుమతులు మంజూరు చేసింది. దీంతో బైపాస్ రోడ్ల నిర్మాణం కోసం కొమ్ముగుట్ట నుంచి రోజు వందల సంఖ్యలో ఎర్రమట్టిని తరలిస్తున్న వైనం నెలకొంది.

ఇలాగే మట్టిని తరలించినట్లయితే రానున్న కొద్ది రోజుల్లోనే కొమ్ముగుట్ట కనుమరుగయ్యే పరిస్థితి రాబోతుందంటూ ఆయా గ్రామాల్లోని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కొమ్ముగుట్టకు సంబంధించి తాడూరు గ్రామ పరిధిలో సర్వే నెంబరు 601లో 64ఎకరాల భూమి, ఇంద్రకల్ గ్రామ పరిధిలో సర్వే నెంబరు 324లో 44ఎకరాలు, చెర్లటిక్యాల గ్రామ పరిధిలో సర్వే నెంబరు 157లో 99ఎకరాల భూమి కలదు. ప్రస్తుతం ఇప్పటికే గత కొన్ని సంవత్సరాలుగా అక్రమంగా అక్రమార్కులు మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నప్పటికీ అడపాదడపా ఆయా గ్రామాలకు చెందిన రైతులు గొడవలు చేయడంతో మధ్య మధ్యలో కాస్త సద్దుమణిగేది. ప్రస్తుతం జాతీయ రహదారికి అధికారులే అనుమతులు ఇవ్వడంతో యథేచ్ఛగా టిప్పర్లతో కొమ్ముగుట్ట నుంచి మట్టిని తరలిస్తున్న వైనం నెలకొంది. ప్రస్తుతం మూడు గ్రామాల శివారులో కలుపుకుని దాదాపు కొమ్ముగుట్ట 40ఎకరాల విస్తీర్ణంలో ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా అటు దుందుభీ నదిలో నుంచి అక్రమ ఇసుక ఇటు కొమ్ముగుట్టలో నుంచి ఎర్రమట్టి తరలుతున్న వైనాన్ని చూసి పరసర గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

● అనుమతి ఉన్న వాహనాలు మాత్రమే తిరుగుతున్నాయి



మన ఊరు మన వాహనానికి సంబంధించి ఇసుక రీచ్ వద్ద అనుమతి ఉన్న వాహనాలనే నింపి పంపిస్తున్నారు. ఒకవేళ అనుమతి లేకుండా ఎవరైనా ఇసుకను తరలించే ప్రయత్నం చేసినట్లయితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. కొమ్ముగుట్టకు సంబంధించి ఎర్రమట్టిని నూతన జాతీయ రహదారి నిర్మాణం కోసం తరలిస్తున్నారు. వీరు మైనింగ్‌శాఖ వద్ద అనుమతులు తీసుకుని మట్టిని తీసుకుపోతున్నారు.

- జయంతి, తహసీల్దార్

ఆదర్శ క్రీడాకారుడు ఉస్మాన్

» డీవైఎస్‌వో జితేందర్



ఉస్మాన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న డీవైఎస్‌వో, విశ్రాంత పీఈటీలు

గద్వాల అర్బన్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): తన క్రీడా నైపుణ్యంతో జాతీయ స్థాయిలో అద్భుత రికార్డులను దక్కించుకున్న ఉస్మాన్ స్ఫూర్తిదాయక క్రీడాకారుడని జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారి పి.జితేందర్ అన్నారు. పట్టణానికి చెందిన ఫుట్‌బాల్ జాతీయస్థాయి ఆటగాడు దివంగత ఉస్మాన్ ఐదవ వర్ధంతిని సోమవారం పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. పీఈటీలు, రిటైర్డ్ పీఈటీలు, సీనియర్ క్రీడాకారులతో కలిసి ఉస్మాన్ చిత్రపటానికి డీవైఎస్‌వో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడిన రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభాకర్, వీరవసంత రాయుడు, అబ్రహం, విజయ్‌బాబు, ప్రకాష్‌లు, క్రీడాకారుడిగా ఉస్మాన్ నాలుగు పర్యాయాలు జాతీయ అవార్డులను అందుకుని నడిగడ్డ పేరును సార్థకం చేశారని కీర్తించారు. ఫుట్‌బాల్ క్రీడాకారుడిగా, అథ్లెటిక్స్ చాంపియన్‌గా, వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఆయన చేసిన సేవలు, సాధించి విజయాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఉస్మాన్ జ్ఞాపకార్థం నిర్వహించిన పోటీల్లో విజేతలైన వారికి కుటుంబ సభ్యులతో కలిసి మెడల్స్, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉస్మాన్ సతీమణి భ్రమరాంబ, కుమారుడు ఒమాన్, వ్యాయామ ఉపాధ్యాయులు హైమావతి, కృష్ణయ్య, బీసన్న, రజనీకాంత్, సతీశ్‌కుమార్, నాగేష్‌బాబు, స్రవంతి, ప్రభాకర్, మోహన్, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు నరసింహ, విజయ్, నరసింహులు, తిరుపతి ఉన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న హాస్యనటుడు



కుటుంబ సభ్యులతో స్వామివారికి అభిషేకం చేస్తున్న హాస్యనటుడు దువ్వాసి మోహన్

అలంపూరుచౌరస్తా, జూలై 21 (ఆంధ్రజ్యోతి): బాలబ్రహ్మేశ్వర ఆలయాలను సోమవారం హాస్యనటుడు దువ్వాసి మోహన్ దర్శించుకున్నారు. కూతురు, అల్లుడు, మనవడితో కలిసి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు.

అనంతరం అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. వారికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

క్రైం కార్నర్

దుప్పట్లో దూరిన కొండచిలువ

» పెబ్బేరు మునిసిపాలిటీలోని 6వ వార్డులో ఘటన



కొండచిలువను అడవిలో వదులుతున్న స్నేక్స్ సొసైటీ అధ్యక్షుడు కృష్ణసాగర్, అటవీశాఖ అధికారి విజయ్

పెబ్బేరు, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : ఇంటి ముందు పడుకున్న ఓ యువకుడి దుప్పట్లోకి భారీ కొండ చిలువ దూరింది. గ్రామస్థులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వనపర్తి జిల్లా, పెబ్బేరు మునిసిపాలిటీలోని (చెలిమిళ్ల) 6వ వార్డులో ఈ సంఘటన జరిగింది. వార్డుకు చెందిన పెళ్లూరి కృష్ణయ్య చిన్న కుమారుడు చెన్నకేశవులు ఆదివారం రాత్రి ఇంటి వరండాలో పడుకున్నాడు. సోమవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో కుక్కలు పెద్దగా అరవడంతో అతడికి మెళకువ వచ్చింది. కుక్కలను తరిమేసి తిరిగి పరుపుమీద పడుకుంటుండగా పాము బుస కొడుతున్న శబ్దం వినిపించింది. దీంతో దుప్పటిని దులపడంతో భారీ కొండ చిలువ బయటకు వచ్చింది. దీంతో తీవ్ర భయాందోళనకు గురైన చెన్నకేశవులు కుటుంబ సభ్యులకు, చుట్టుపక్కల వారికి తెలిపాడు. అతడికి సోదరుడి వరుసైన పెళ్లూరి మల్లేశ్ స్నేక్స్ సొసైటీ అధ్యక్షుడు కృష్ణ సాగర్‌కు సమాచారం అందించడంతో అతడు తన బృందంతో అక్కడికి చేరుకున్నాడు. మెట్ల కింద దాగివున్న 7 ఫీట్ల పొడవు, 13 కిలోల బరువైన కొండ చిలువను గుర్తించి బంధించాడు. దానిని ఫారెస్ట్ అధికారి విజయ్ సమక్షంలో అడవిలో వదిలేశారు. ఈ సందర్భంగా చెన్నకేశవులు మాట్లాడుతూ తన ప్రాణాలను కుక్కలే కాపాడాయన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



తిమ్మురెడ్డి (ఫైల్)

కృష్ణ, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన నారాయణపేట జిల్లా, కృష్ణ మండల పరిధిలోని గుడేబల్లూరు గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తిమ్మురెడ్డి (35) పొలం విక్రయించి కొడుకు పెళ్లి చేద్దాం అనడంతో భార్య శంకరమ్మ అభ్యంతరం తెలిపింది. ఉన్న ఎకరంన్నర పొలాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించేందుకు వీల్లేదని స్పష్టం చేసింది. దీంతో అతడు మనస్తాపం చెంది ఆదివారం ఉదయం బయటకు వెళ్లి పురుగుల మందు తాగి ఇంటికి చేరుకున్నాడు. ఇంటి ముందు బాధతో పొర్లాడుతున్న భర్తను గమనించిన శంకరమ్మ, కుటుంబ సభ్యులు అతడిని కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ రిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. సంఘటనపై భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నవీద్ తెలిపారు. తిమ్మురెడ్డికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు

నాలుగు ఇళ్లలో చోరీకి యత్నం

» పక్కింటి యువకుడు కేకలు వేయడంతో పరారైన దొంగలు



బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్న ఎస్ఐ

గద్వాల క్రైం, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నాలుగు ఇళ్లలో దొంగలు చోరీకి యత్నించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గద్వాల పట్టణంలోని వేణుకాలనీలోని ప్రభుత్వ ఉద్యోగి అశోక్ ఇంట్లో దొంగలు చొరపడి బీరువాను పగులగొట్టేందుకు యత్నించారు. పక్క ఇంట్లో ఉండే మహేశ్ అనే యువకుడు ఆ శబ్దాలు విని నిద్ర లేచాడు. కిటికీలోంచి చూడగా ఇద్దరు దొంగలు కనిపించారు. దీంతో పెద్దగా కేకలు వేయడంతో వారు వెనుక తలుపు నుంచి పరారయ్యారు. అంతకు ముందే దొంగలు అదే కాలనీలోని ఉపాధ్యాయుడు సాయిప్రకాష్, హోటల్ యజమాని బుగ్గారెడ్డి, ప్రభుత్వ ఉద్యోగి అశోక్, మరో ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఇళ్లలో ఆదివారం అర్ధరాత్రి చోరీకి యత్నించారు. కానీ వారికి విలువైన వస్తువులు దొరకలేదు. ఈ మేరకు స్థానికులు సమాచారం అందించడంతో సీఐ టంగుటూరి శ్రీను, పట్టణ ఎస్ఐ కళ్యాణ్‌కుమార్ కాలనీకి చేరుకొని పరిశీలించారు. క్లూస్‌టీం సభ్యులు ఆధారాలను పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అయితే ఓ ఇంట్లో లక్ష రూపాయలను దొంగలు ఎత్తుకెళ్లినట్లు బాధితులు పోలీసులకు తెలిపారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

» పోలీసులకు ఫిర్యాదు చేసిన వివాహిత

నవాబ్‌పేట, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : అత్తింటివారు అదనపు కట్నం కోసం వేధిస్తుండటంతో ఓ వివాహిత పోలీసులను ఆశ్రయించింది. నవాబ్‌పేట ఎస్ఐ విక్రం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా, చౌడాపూర్ మండలం కిష్టంపల్లి తండాకు చెందిన మమతకు మహబూబ్‌నగర్ జిల్లా, నవాబ్‌పేట మండలం, రాంసింగ్ తండా పంచాయతీ పరిధిలోని నాగమ్మగడ్డతండాకు చెందిన రాజేష్‌తో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. వారికి పిల్లలు పుట్టకపోవడంతో భర్త, అత్త, బావలు ఆమెను రూ. 5 లక్షలు అదనపు కట్నం కావాలని వేధింపులకు గురి చేశారు. దీంతో ఆమె ఇటీవల పుట్టింటికి చేరుకున్నది. సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పెళ్లి సమయంలో రూ. 2లక్షలు, 10 తులాల బంగారం, 30 తులాల వెండి ఇచ్చినట్లు అందులో పేర్కొన్నది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న కలప స్వాధీనం

కొల్లాపూర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ సమీపంలోని నల్లమల అటవీప్రాంతం నుంచి రెండు ఎద్దుల బండ్లపై తరలిస్తున్న కలపను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వారు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నల్లమల అడవిలో ఆదివారం అర్ధరాత్రి పెట్రోలింగ్ చేస్తున్న అటవీ శాఖ అధికారులకు కోతిగుండు ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులు నార వేప మొద్దులను 2 ఎద్దుల బండ్లలో తీసుకొస్తూ కనిపించారు. దీంతో కలపను స్వాధీనం చేసుకొని, బండ్లతో సహా మొలచింతలపల్లి డిపోకు తరలించారు. నిందితులపై కేసు నమోదు చేశారు. తనిఖీల్లో సెక్షన్ అధికారులు శివకుమార్, జయరాజ్, బీట్ అధికారి శ్యామ్, శశికుమార్, బేస్ క్యాంపు వాచర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో సారా తరలింపు

» ముగ్గురు మహిళలపై కేసు నమోదు

వీపనగండ్ల, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ బస్సులో సారాను తరలిస్తున్న ముగ్గురు మహిళలపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ శాఖ కొత్తకోట సీఐ కరుణ తెలిపారు. వనపర్తి జిల్లా, వీపనగండ్ల మండలంలో సోమవారం ఈ సంఘటన జరిగింది. మండల పరిధిలోని తూముకుంట, సంగ్రటావ్‌పల్లి గ్రామాల్లో ఎక్సైజ్ ఎస్ఐ పృథ్వి, సిబ్బంది తిరుమలేశ్, జనార్దన్, విష్ణువర్ధన్‌లు తనిఖీలు చేశారు. ఆర్టీసీ బస్సులో సారా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో బస్సును ఆపి సోదా చేశారు. ముగ్గురు మహిళల దగ్గర 33.75 లీటర్ల సారా లభ్యమైంది. దీంతో సారాను స్వాధీనం చేసుకొని, నిందితులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. సారా తయారు చేసినా, తరలించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మరిన్ని మీ సేవలు

» గత ఏడాది అదనంగా తొమ్మిది రకాల సేవలు » ఈ ఏడాది వివాహ రిజిస్ట్రేషన్, మార్కెట్ వాల్యుయేషన్ పత్రాల జారీ » స్లాట్ బుక్ చేసుకొని సర్టిఫికెట్లు పొందే సదుపాయం » నారాయణపేట జిల్లాలో 84 కేంద్రాలు

నారాయణపేట, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా 'మీ సేవ' కేంద్రాల్లో మరిన్ని మెరుగైన సేవలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ధ్రువపత్రాల జారీలో జాప్యాన్ని నివారించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 2011లో సులభంగా.. వేగంగా.. అనే నినాదంతో మీ సేవ కేంద్రాలను ఏర్పాటు చేసింది. మొదట్లో కొన్ని రకాల సేవలు మాత్రమే అందుబాటులో ఉండేవి. ఆ తర్వాత దశల వారీగా సేవలను విస్తరించారు. ప్రస్తుతం రెవెన్యూ, రవాణా, పోలీస్, మునిసిపల్, విద్యుత్, దేవాదాయ, వ్యవసాయం, రిజిస్ట్రేషన్, పౌరసరఫరాలు, విద్యాశాఖలకు చెందిన 300 రకాల పౌర సేవలను అందిస్తున్నారు.



నారాయణపేట పట్టణంలోని మీ సేవ కేంద్రం

దశల వారీగా సేవల పెంపు

గతంలో అందిస్తున్న సేవలకు తోడు రాష్ట్ర ప్రభుత్వం 2024, ఆగస్టు 31న 9 రకాల సేవలను మీ సేవ పరిధిలోకి తీసుకొచ్చింది. అందులో రెవెన్యూశాఖ పరిధిలోని విద్యార్థి గ్యాప్ సర్టిఫికెట్, పేరు మార్పిడి, కులం, ఆదాయం, మైనారిటీ, క్రీమీ లేయర్-నాన్ క్రీమీ లేయర్, వయో వృద్ధుల నిర్వహణ, కేసుల పర్యవేక్షణ సేవలు ఉన్నాయి. అలాగే అటవీ శాఖ పరిధి లో వన్యప్రాణుల దాడిలో మృతి చెందిన మనుషులు, జంతువులకు పరిహారం, కలప (టింబర్) డిపోలు, సామిల్ అనుమతులు, క్రమబద్ధీకరణ, నిర్వహణ తదితర సేవలను మీ సేవ జాబితాలో చేర్చింది. తాజాగా గత నెల 27 నుంచి రిజిస్ట్రేషన్ శాఖకు చెందిన వివాహ ధ్రువీకరణ, వ్యవసాయయేతర భూముల మార్కెట్ విలువ పత్రాల (వాల్యుయేషన్) సేవలను అందులో చేర్చారు. నారాయణపేట జిల్లా వ్యాప్తంగా 84 మీ సేవ కేంద్రాలున్నాయి. రూరల్, గ్రామీణ ప్రాంతాల్లో 77, పట్టణ ప్రాంతాల్లో 6 కేంద్రాలున్నాయి. వీటితో పాటు నారాయణపేట మునిసిపల్ ఆవరణలో ప్రభుత్వానికి సంబంధించిన మీ సేవ కేంద్రం ఉంది.

వివాహ రిజిస్ట్రేషన్ కోసం..

గతంలో వివాహ రిజిస్ట్రేషన్ కోసం టీ-పోలియో యాప్ ద్వారా, లేకుంటే ఏజెంట్ ద్వారా రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు మీ సేవ కేంద్రాల్లోనే స్లాట్ బుక్ చేసుకోవచ్చు. అందుకోసం యువతీ యువకుల ఆధార్, వయసు ధ్రువీకరణ, ఇరు వైపుల వారి పెళ్లి పత్రికలు, తల్లిదండ్రుల వివరాలు, రెండు పెళ్లి ఫొటోలు, ముగ్గురు సాక్షుల ఆధార్ కార్డులు, ఆలయంలో పెళ్లి చేసుకుంటే సంబంధిత రశీదును అందించాల్సి ఉంటుంది. ఆ వివరాలను మీసేవ నిర్వాహకులు ఆన్‌లైన్లో నమోదు చేసి స్లాట్ బుక్ చేస్తారు. నిర్ణీత తేదీ, సమయం మేరకు దంపతులు, ముగ్గురు సాక్షులతో కలిసి సబ్ రిజిస్ట్రార్ ఎదుట హాజరు కావాల్సి ఉంటుంది. ఆయన వాటిని పరిశీలించి వివాహ ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేస్తారు.

మార్కెట్ విలువ పత్రాల జారీ

గృహ నిర్మాణాలు, ఇతర బ్యాంకు రుణాల కోసం వ్యవసాయేతర భూములకు మార్కెట్ విలువను నిర్ధారించే (వాల్యుయేషన్) ధ్రువపత్రాలు తప్పనిసరి. గతంలో వీటిని రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మ్యానువల్‌గా తీసుకోవాల్సి ఉండేది. ప్రస్తుతం వాటిని కూడా మీసేవ కేంద్రాల ద్వారా అందిస్తున్నారు. అందుకోసం ఆధార్‌కార్డు, ఇల్లు, స్థలం డాక్యుమెంట్లు, పన్ను రశీదు, జిల్లా, గ్రామం, మండలం వివరాలను సమర్పించాలి ఉంటుంది.

సేవలను సద్వినియోగం చేసుకోవాలి



మీసేవ ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలి. తాజాగా వివాహ రిజిస్ట్రేషన్, మార్కెట్ విలువ సర్టిఫికెట్ల జారీకి స్లాట్ బుకింగ్ సదుపాయం అందుబాటులోకి వచ్చింది. మీ సేవ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. ప్రజల నుంచి నిర్ధారిత రుసుమును మాత్రమే తీసుకోవాలి. అధికంగా వసూలు చేసినా, ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటాం.

- విజయ్ కుమార్, జిల్లా మేనేజర్, మీ సేవ, నారాయణపేట.

చిరస్థాయిగా నిలిచే ప్రజాకవిత్వం

» ఎమ్మెల్సీ, గోరటి వెంకన్న » 'రేపటి కాలం' పుస్తకావిష్కరణ



రేపటి కాలం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గోరటి వెంకన్న, కవులు, రచయితలు

నాగర్‌కర్నూల్ టౌన్, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో ఎన్ని రకాల కవిత్వాలు పుట్టుకొచ్చినా, ప్రజా కవిత్వమే చిరస్థాయిగా నిలుస్తుందని ఎమ్మెల్సీ, ప్రముఖ కవి, గాయకుడు గోరటి వెంకన్న అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన కవి ఎదిరెపల్లి కాశన్న రచించిన 'రేపటి కాలం' కవితల పుస్తకాన్ని సోమవారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీంతో కలిసి ఆవిష్కరించారు. కవి సంగమం వ్యవస్థాపకుడు, కవి యాకుబ్ సభకు అధ్యక్షత వహించి రేపటి కాలం పుస్తకాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా గోరటి వెంకన్న మాట్లాడుతూ సమకాలీన సమాజపు అలజడులకు చలించిన రచయిత కాశన్న గుండె లోతుల్లో నుంచి పద్యమై పలికారన్నారు. అసమానతలు, డోపిడీ, అధర్మం, మతోన్మాదం, కుల వెలివేతలను ధిక్కారంగా వినిపించాడని ప్రశంసించారు. మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్రనాథ్, జాతిపిత మహాత్మాగాంధీ, అంబేడ్కర్, మహాత్మా జ్యోతిరావు ఫూలే, ప్రజా హక్కుల ఉపాధ్యాయుడు బాల జంగయ్యలపై స్మృతి కవిత్వం రాసి అభ్యుదయంగా నిలిచారని కొనియాడారు. కందనూలు జిల్లా నుంచి చాలా మంది మిత్రులు కవిత్వంలోకి రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత తిగుళ్ల గోపాల్, కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి, కవి, విమర్శకులు సామిడి జగన్ రెడ్డి, చింతలపల్లి భాస్కర్‌రావు, నాగవరం బాల్‌రాం, వనపట్ల సుబ్బయ్య, కందికొండ మోహన్, రమేశ్‌బాబు, కల్వకోలు మద్దిలేటి, గుడిపల్లి నిరంజన్, ముచ్చర్ల దినకర్, పి.వహీద్‌ఖాన్, కూరాకుల ఆంజనేయులు, ఎండీ.ఖాజా, బాలస్వామి పాల్గొన్నారు.

సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

» అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

బల్మూరు, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : పంటలకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశయాలు ఒక్కటేనని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా, బల్మూరు మండల పరిధిలోని గట్టుతుమ్మెన్ గ్రామ స్టేజీ సమీపంలోని పంట కాల్వ వద్ద సోమవారం ఆయన పూజలు చేసి, కృష్ణానది నీటికి స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అచ్చంపేట నియోజకవర్గంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాలకు మాత్రమే కృష్ణానది నీరు అందుతోందని, మిగతా ప్రాంతాలకు కూడా సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందించడమే తమ లక్ష్యమని, వ్యక్తిగత విమర్శలను పట్టించుకోబోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, బీసీ నాయకులు గిరివర్ధన్‌గౌడ్, కాశన్నయాదవ్, సీనియర్ నాయకులు సుధాకర్‌గౌడ్, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.



పంట కాలువ వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

23 పందుల అపహరణ

» యజమానులు సినీ ఫక్కీలో వెంటాడినా దొరకని దొంగలు » విచారణ చేపట్టిన ఆత్మకూరు సీఐ, ఎస్ఐలు

ఆత్మకూరు, జూలై 21(ఆంధ్రజ్యోతి) : వనపర్తి జిల్లా, ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని పరమేశ్వర స్వామి చెరువు కట్ట బ్రిడ్జి కింద ఉన్న 23 పందులను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. ఈ సంఘటన ఆదివారం అర్ధరాత్రి జరిగింది. పందుల యజమాని పరశురాం తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. అతడు పరమేశ్వర స్వామి చెరువు కట్ట బ్రిడ్జి కింద పందుల షెడ్డు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చెరువు కట్ట బ్రిడ్జిపై సంచరిస్తున్నట్లు షెడ్డు వద్ద ఏర్పాటు చేసిన సీసీ కేమెరాల్లో నమోదయ్యింది. దీనికి సంబంధించిన వీడియోను మొబైల్ ఫోన్‌లో చూసి పరశురాంతో పాటు, అతడి సోదరుడు చెన్నయ్య, బంధువులతో కలిసి చెరువు కట్ట వద్దకు చేరుకున్నారు. అర్ధరాత్రి 1:30 గంటల సమయంలో షెడ్డులోని పందులను బొలెరో వాహనంతో ఎక్కించుకొని వెళ్లి పోతుండగా గమనించి అడ్డుకున్నారు. దీంతో వారు ఖాళీ సీసాలతో దాడి చేసి పారిపోవడంతో, వారిని వెంబడించారు. ఆ తర్వాత బొలెరో వాహనం పిన్నంచర్ల, అల్లిపూర్, అమ్మాపూర్ గ్రామాల మీదుగా మదనాపూర్ రైల్వే గేటు వద్దకు చేరుకోగా, గేటు పడటంతో ఆగిపోయారు. ఆ వాహనాన్ని వెంబడిస్తూ వచ్చిన పరశురాం తదితరులు మళ్లీ అడ్డుకొనేందుకు యత్నించగా, సీసాలతో దాడి చేస్తూ సీసీ కుంట వైపు వెళ్లారు. దీంతో పరశురాం సీసీ కుంటలో ఉండే వారి బంధువులకు సమాచారం అందించారు. వారు రోడ్డుకు అడ్డంగా ఒక బొలెరో వాహనం, కారును అడ్డుగా ఉంచి వేచి ఉన్నారు. దొంగలు తమ వాహనంతో వాటిని ఢీకొని, కురుమూర్తి జాతర ప్రధాన రహదారి మీదుగా పారిపోయారు. దీంతో బాధితులు వెనుదిరిగి షెడ్డు వద్దకు చేరుకొని పరిశీలించగా 23 పందులను ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. వాటి విలువ రూ. 3 లక్ష లకు పైగా ఉంటుందని బాధితులు తెలిపారు. సంఘటనపై సోమవారం వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఆత్మకూరు సీఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్ తెలిపారు.



పందుల యజమానులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్న సీఐ, ఎస్ఐ

స్పోర్ట్స్ బాక్స్



సైక్లింగ్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారిణులు

జాతీయ స్థాయి పోటీలకు 'పేట' విద్యార్థులు

మక్తల్, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట జిల్లాకు చెందిన 15 మంది క్రీడాకారిణులు జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని బండ్లగూడలో ఈ నెల 20న జరిగిన రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీల్లో జిల్లాకు చెందిన 79 మంది క్రీడాకారిణులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. వారిలో 10 కిలోమీటర్ల రోడ్ స్పీడ్ సైక్లింగ్ క్రీడల్లో పి.శ్రావణి, గంగోత్రి, భవానీ ప్రతిభ కనపరిచినట్లు తెలిపారు. అలాగే 20 కిలోమీటర్ల విభాగంలో అనూష ప్రథమ స్థానం, అభినయ ద్వితీయ స్థానం, త్రివేణి తృతీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. సబ్ జూనియర్ 5 కిలోమీటర్ల విభాగంలో హిమజ మూడవ స్థానం, భావన 4వ స్థానం, శివాని 5వ స్థానం, సిరి ప్రార్థన 6వ స్థానం సాధించారు. 10 కిలోమీటర్ల విభాగంలో శ్రావణి ప్రథమ, గంగోత్రి ద్వితీయ, భార్గవి, తృతీయ, కె.త్రివేణి 4వ, శిరీష 5వ స్థానంలో నిలిచారు. వీరు ఆగస్టు నెలాఖరులో నిర్వహించనున్న జాతీయస్థాయి సైక్లింగ్ పోటీల్లో పాల్గొననున్నట్లు గోపాలం తెలిపారు.

పాలమూరులో కుండపోత

» జలమయమైన రహదారులు

» ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు



మహబూబ్‌నగర్ పట్టణంలో కురుస్తున్న వర్షం

మహబూబ్‌నగర్/ వనపర్తి/నారాయణపేట/నాగర్‌కర్నూల్ టౌన్, జూలై 21 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా సోమవారం భారీ వర్షం కురిసింది. సోమవారం రాత్రి మహబూబ్‌నగర్ పట్టణంలో గంటన్నర పాటు కుండపోత వర్షం కురవడంతో జనజీవనం స్తంభించిపోయింది. రహదారులన్నీ జలమయమయ్యాయి. పెద్ద చెరువులో నీటిని ఇప్పటికే తూము ద్వారా వదలడంతో నీరు ఖాళీ అయ్యింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షపు నీటిని చెరువులోకి మళ్లిస్తున్నారు. దీంతో లోతట్టున ఉన్న బీకేరెడ్డి, రామయ్యబౌళి కాలనీలకు వరద ముప్పు తప్పింది. అలాగే జిల్లాలోని జడ్చర్ల, బాలనగర్, మిడ్జిల్, హన్వాడ మండలాల్లోనూ భారీ వర్షం కురిసింది. పాలమూరులో 8 సెంటీమీటర్ల వర్షం కురిసింది. ఆదివారం అర్ధరాత్రి తరువాత కూడా జిల్లాలోని పలు మండలాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. జడ్చర్లలో 58.5, భూత్పూర్‌లో 47.7, మహబూబ్‌నగర్‌లో 40.4, మహ్మదాబాద్‌లో 40.7, హన్వాడలో 32.8 మిలీమీటర్ల వర్షపాతం నమోదైంది.

- నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాదు మండలంలో 70.0 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. నాగర్‌కర్నూల్‌లో 53.0 మిల్లీ మీటర్లు, తిమ్మాజిపేటలో 52.0, తాడూరులో 42.0, బిజినేపల్లిలో 40.6, పదరలో 32.2, బల్మూరులో 28.4, అచ్చంపేటలో 28.0, ఉప్పునుంతలలో 26.2, వంగూరులో 25.6 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది.

- వనపర్తి జిల్లా ఖిల్లాఘణపురం మండలంలో 31.5 మిల్లీ మీటర్లు, నారాయణపేట జిల్లా గుండుమాల్ మండలంలో 49.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కొత్తపల్లి మండలంలో 46.3, మద్దూర్‌లో 35.5, మాగనూర్ 30.8, నారాయణపేట 21.4, ఊట్కూర్ 17.3, మరికల్ 16.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయ్యింది.

వాన నీటిపై ఇద్దరి మధ్య గొడవ

» ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు

నవాబ్‌పేట, జులై 21 (ఆంధ్రజ్యోతి) : ఇంటి గూనల నుంచి వచ్చే వర్షపు నీటిపై ఇద్దరి మధ్య జరిగిన గొడవ పోలీసు కేసుల వరకు దారి తీసింది. నవాబ్‌పేట ఎస్ఐ విక్రం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా, చౌడాపూర్ మండలం, కన్మన్‌కాల్వకు చెందిన వల్కె గోపాల్ తన ఇంటి ఆవరణలో ఇంటి నిర్మాణం కోసం పిల్లర్ గుంతలు తీశాడు. ఈ నెల 19 పక్కింటికి చెందిన జంబులయ్య ఇంటి గూనల నుంచి వర్షపు నీరు ఆ గుంతల్లోకి చేరింది. దీంతో గోపాల్ ఆ గూనలను సిమెంటుతో మూయించాడు. దీంతో వారు ఘర్షణకు దిగడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. దీంతో వారు పరస్పరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

వనపర్తి రూరల్, జులై 21 (ఆంధ్రజ్యోతి) : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన వనపర్తి మండల పరిధిలోని నాగవరం శివారులో సోమవారం జరిగింది. రూరల్ ఎస్ఐ రేవంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి పట్టణానికి చెందిన రమేశ్ ద్విచక్రవానంపై కొత్తకోటకు వెళ్లి తిరిగి వస్తున్నాడు. నాగవరం శివారుకు రాగానే ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి అతడిని జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం వైద్యులు హైదరాబాద్‌కు రెఫర్ చేశారు. కుటుంబ సభ్యుడు దాసర్ల రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇంటర్వ్యూ..

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

» శంషుద్దీన్, ఎస్‌ఐ



చారకొండ, జూలై 21 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ శంషుద్దీన్ హెచ్చరించారు. సోమవారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు.

మండలంలో ప్రజల సహకారం ఉందా?

ప్రజల సహకారంతోనే శాంతి భద్రతల రక్షణ సాధ్యం అవుతుంది. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులో నిజం ఉంటే కేసులు నమోదు చేస్తున్నాం. భార్యభర్తల మధ్య ఘర్షణ, గ్రామాల్లో చిన్న చిన్న కొట్లాటలపై ఫిర్యాదులు వస్తే ఇరువురికి కౌన్సెలింగ్ ఇచ్చి రాజీ కుదురుస్తున్నాం.

రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నారా?

ప్రతీ రోజు ప్రధాన రహదారిపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. వాహనదారులు హెల్మెట్, సీటు బెల్టు ధరించి నడపాలని సూచిస్తున్నాం. మద్యం తాగి వాహనాలు నడిపే వారిని గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకుంటున్నాం.

యువతకు సూచనలు చేస్తున్నారా?

మండలంలో యువత చెడు మార్గాలు అనుసరించకుండా ఉన్నత స్థాయిలో ఎదిగేలా కృషి చేస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగాలపై యువతకు అవగాహన కల్పిస్తున్నాం.

న్యూస్ బాక్స్

నాయీ బ్రాహ్మణుల కులవృత్తిని కాపాడుకుందాం

చారకొండ, జూలై 21 (ఆంధ్రజ్యోతి): నాయీ బ్రాహ్మణుల కుల వృత్తిని (సెలూన్) ఎవరైనా చేసుకోవచ్చని హైకోర్టు తీర్పు ఇవ్వడం బాధకరమని, కుల వృత్తిని కాపాడుకునేందుకు కలిసికట్టుగా రావాలని నాయీ బ్రహ్మణుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లంపల్లి రవినాయి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని దుర్గమాత ఆలయ ఆవరణంలో మండల నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో శంకరయ్య, తిరుపతయ్య, వెంకటయ్య, సత్యనారాయణ, రాము, పెద్ద వెంకటేష్, ఆంజనేయులు, తిరుమలేష్ పాల్గొన్నారు.

చెరువుల్లోకి చేరిన నీరు



ఐతోల్ సమీపంలో పెద్దచెరువులోకి చేరిన వర్షపు నీరు

తాడూరు, జూలై 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. 42మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఎస్వో నరేందర్ తెలిపారు. భారీ వర్షం కురవడంతో పొలాల్లో నుంచి నీరంతా బయటకెళ్లి భలాన్‌పల్లి, ఐతోల్, సిర్సవాడ, గోవిందాయపల్లి గ్రామంలోని పెద్దచెరువులోకి చేరింది.

టీడీపీకి పూర్వ వైభవం తీసుకొస్తాం



మండల అధ్యక్షుడికి నియామకపత్రం అందిస్తున్న అడ్‌హక్ కమిటీ సభ్యులు

చారకొండ, జూలై 21 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీకి క్షేత్రస్థాయిలో పూర్వ వైభవం తీసుకొస్తామని జిల్లా అడ్‌హక్ కమిటీ సభ్యులు ఎం.తిమ్మయ్య, ఆర్.కాశన్న తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో మండల కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా సందూరి శ్రీనయ్యగౌడ్, ఉపాధ్యక్షుడిగా కాసం యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా ఏలే శ్రీనివాసులు, కోశాధికారిగా బండారి నిరంజన్, కార్యదర్శులుగా నారోజు వెంకటయ్య, సందూరి అలివేల, మోర ఆంజనేయులును ఎంపిక చేసినట్లు తెలిపారు.

కాయకల్ప చికిత్స కేంద్రం మంజూరు

అచ్చంపేట రూరల్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సిద్దాపూర్ పీహెచ్‌సీ పరిధిలోని చందాపూర్ సబ్ సెంటర్ కాయకల్ప చికిత్సకు ఎంపికైనట్లు ఫార్మసీ ఆఫీసర్ భగత్‌సింగ్ సోమవారం తెలిపారు. చికిత్సకు పాటించాల్సిన నిబంధనలు, అమర్చాల్సిన పరికరాలపై సిద్దాపూర్ డాక్టర్లు శివశంకర్, ప్రశాంత్ కృషి చేసినట్లు తెలిపారు. కాయకల్ప చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.

ఊరంతా చిత్తడే..

» కేఎల్‌ఐ ఉప కాల్వలో నుంచి ఉసురుతున్న నీరు

» రోడ్లన్నీ బురదమయం

» నక్కపల్లి వాసులకు తప్పని అవస్థలు



నక్కలపల్లిలో బురదమయంగా మారిన ఎస్సీ కాలనీలో అంతర్గత రోడ్డు

పెద్దకొత్తపల్లి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): కేఎల్‌ఐ ఉప కాల్వ ద్వారా పొలాలకు పారే నీరు కాల్వలో నుంచి ఉసురుతుండడంతో ఊరంతా చిత్తడిగా మారింది. మండలంలోని నక్కలపల్లి గ్రామంలో మహాత్మాగాంధీ, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం సబ్ కెనాల్స్ గుండా నీరు పొలాలకు పారుతున్న నేపథ్యంలో కాల్వలో నుంచి నీరు ఉసరడంతో గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో రహదారుల గుండా నీరు జాలువారుతూ ప్రధాన సీసీ రోడ్లపై పారుతోంది. ఏటా తమకు అవస్థలు తప్పడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కష్టాలు ఎవరూ తీర్చడం లేదని నక్కలపల్లి వాసులు వాపోతున్నారు. కేఎల్‌ఐ గుడిపల్లి గట్టు రిజర్వాయర్ నుంచి నక్కలపల్లి గ్రామం తూర్పున(ఎగువ) నుంచి డీ-6 సబ్ కెనాల్ ద్వారా సాగునీరు పొలాలకు నిత్యం పారుతుంది. రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేస్తే గ్రామంలోని అంతర్గత రోడ్లు జాలు నీటితో చిత్తడిగా మారుతున్నాయి. డీ-6 సబ్ కెనాల్ నుంచి నీరు ఉసరకుండా కాల్వలకు ఇరువైపులా పటిష్టమైన సీసీ లైనింగ్ చేయాలని ఎన్నోమార్లు నీటి పారుదల శాఖ అధికారులకు మొరపెట్టుకున్నారు. తమ గోసను పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లోని ఇళ్ల నుంచి బయటకు రావాలన్న రహదారి నడవలేకపోతున్నట్లు వాపోతున్నారు. నక్కలపల్లి నుంచి పెద్దకొత్తపల్లికి వచ్చే లింకు రోడ్డు మార్గం సైతం బురదమయంగా తయారైంది.

సీసీ లైనింగ్ పనులు చేపట్టాలి



గుడిపల్లి గట్టు రిజర్వాయర్ నుంచి డీ-6 కెనాల్ ద్వారా పొలాలకు నీరు విడుదల చేయడంతో నక్కలపల్లి గ్రామంలోకి కెనాల్ నీరు ఉసురుతుంది. కాల్వలో నుంచి నీరు ఉసరకుండా సీసీ లైనింగ్ పనులు చేపట్టాలి. ఇరిగేషన్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

-కే.సుధాకర్‌రెడ్డి, నక్కలపల్లి

ఒక్క కెమెరా వంద మంది పోలీసులతో సమానం

» డీఎస్పీ సైరెడ్డి వెంకట్‌రెడ్డి



మాట్లాడుతున్న డీఎస్పీ సైరెడ్డి వెంకట్‌రెడ్డి

కల్వకుర్తి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని డీఎస్పీ సైరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. పట్టణంలో భగత్‌సింగ్ కాలనీవాసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సీఐ నాగార్జున, ఎస్‌ఐ మాధవరెడ్డి, భగత్‌సింగ్ కాలనీ అధ్యక్షుడు ఎముక జంగయ్యలతో కలిసి డీఎస్పీ సోమవారం ప్రారంభించారు. డీఎస్పీ మాట్లాడుతూ.. పోలీసులు ప్రజల, శాంతిభద్రత పరిరక్షణలో 24గంటలు పని చేస్తున్నారని తెలిపారు. ఎక్కడైనా ఏ సమస్య తలెత్తిన 100కు డయల్ చేయాలని సైబర్ క్రైం జరిగితే 1930కు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో లింగారెడ్డి, జగదీశ్, ఎంఈవో శంకర్, పరిపూర్ణం, కాలనీవాసులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

» రాష్ట్ర టెలికాం శాఖ డైరెక్టర్ శ్రీనివాస్ బహదూర్



ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని లబ్ధిదారుడికి అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తిమ్మాజిపేట, జూలై 21 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతున్నాయని రాష్ట్ర టెలికాం శాఖ డైరెక్టర్ శ్రీనివాస్ బహదూర్ అన్నారు. మండలంలోని హనుమాన్‌తండాలో సోమవారం ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుడి నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ఉస్మాన్, మల్లేష్‌ముదిరాజ్, వినోద్‌కుమార్, గణేష్‌నాయక్, శ్రీరామ్, పంచాయతీ కార్యదర్శి ఖాజా తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట టౌన్: పట్టణంలో ఇల్లు లేని ప్రతీ పేదవాడికి ప్రజాపాలనలో నిర్మించి ఇస్తామని మునిసిపల్ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. గురువారం పట్టణంలోని 10, 17, 18 వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాని కౌన్సిలర్ సునితా రెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. లక్ష్మణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెజార్టీ స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కందనూలు, జూలై 21 (ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను పార్టీని గెలిపించాలని బీజేపీ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ఫంక్షన్‌హాల్‌లో స్థానిక సంస్థల ఎన్నికల బీజేపీ కార్యశాలలో ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో అత్యధిక స్థానాలను పార్టీ కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఘనంగా ఖర్గే జన్మదిన వేడుకలు



తెలకపల్లిలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తెలకపల్లి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జన్మదినం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ యాదయ్య, సూర్యబాల గౌడ్, ప్రకాష్, ఈశ్వరయ్య, నిరంజన్, బుచ్చిరెడ్డి, రేణయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి: కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. బ్రుంగి ఆనంద్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డి, నిజామొద్దీన్, రవి పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యను అధిగమించేందుకు కృషి

» ఎస్‌ఈ కేవీ నర్సింహారెడ్డి



వంగూరులో సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్‌ఈ

వంగూరు, జూలై 21 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్‌ను అందించి సమస్యలను అధిగమిస్తామని ట్రాన్స్‌కో ఎస్‌ఈ కేవీ నర్సింహారెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించి సోలార్ విద్యుత్ పనులను పరిశీలించారు. అనంతరం వంగూరులోని సబ్‌స్టేషన్ పరిశీలించారు. చెట్ల కొమ్మల మధ్య ఉన్న వైర్లను, ప్రమాదభరితంగా ఉన్న స్తంభాలను సరి చేస్తామన్నారు. ఏడీ శంకరయ్య పాల్గొన్నారు.

గ్రామాల్లో నాణ్యమైన విద్యుత్

వెల్దండ: గ్రామాల్లో నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నట్లు ట్రాన్స్‌కో ఎస్‌ఈ నర్సింహారెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని బండోనిపల్లి, పల్గుకిందితండా, వెల్దండ సబ్‌స్టేషన్‌లను తనిఖీ చేశారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగితెలుసుకున్నారు. ఏడీఏ శంకరయ్య, ఏఈ వెంకటేష్, సిబ్బంది ఉన్నారు.

ఎస్‌ఈని సన్మానించిన నాయకులు

కల్వకుర్తి: విద్యుత్ శాఖ నూతన ఎస్‌ఈగా బాధ్యతలు చేపట్టిన నరసింహారెడ్డి సోమవారం కల్వకుర్తి ఏడీఈ కార్యాలయాన్ని సందర్శించారు. మాజీ సర్పంచ్ పసుల సుదర్శన్‌రెడ్డి, షానవాజ్ ఖాన్ శాలువాతో సత్కరించారు. 15ఏళ్ల క్రితం కల్వకుర్తిలో పని చేసి ఎస్‌ఈగా రావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

వెల్దండ, జూలై 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గోసుల రాజమ్మ కుటుంబాన్ని సోమవారం మాజీ ఎమ్మెల్యేలు జైపాల్‌యాదవ్, అంజయ్యయాదవ్ పరామర్శించారు. అదేవిధంగా అనారోగ్యంతో మృతిచెందిన ఆసిఫ్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో లక్ష్మీనర్సింహారెడ్డి, యాదగిరి, నిరంజన్, హన్మంతునాయక్, ప్రసాద్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీకి..

కల్వకుర్తి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): వంగూరు మాజీ ఎంపీపీ మణెమ్మ అనారోగ్యానికి గురి కావడంతో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్ బాధిత కుటుంబాన్ని పట్టణంలోని విద్యానగర్ కాలనీలో సోమవారం పరామర్శించారు. రూ.5వేల ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

లయన్స్‌క్లబ్ కమిటీ ఎన్నిక

కల్వకుర్తి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని లయన్స్ భవన్‌లో సోమవారం సభ్యుల సమావేశం ఫౌండర్ అధ్యక్షుడు కలిమిచెర్ల అధ్యక్షతన జరిగింది. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీధర్, కార్యదర్శిగా గోపాల్, కోశాధికారిగా శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సతీష్, వెంకటేష్, కిషన్, వేణు, సత్యం, రవిగౌడ్, బుచ్చయ్య, శర్మ తదితరులు ఉన్నారు.

బ్రోచర్ ఆవిష్కరణ

కల్వకుర్తి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): స్వామి వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల బ్రోచర్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలు ఆవిష్కరించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో గురజాడ కాన్ఫరెన్స్ హాల్‌లో బృందం అధ్యక్షుడు శివ, సభ్యులు వారిని కలిశారు. యువత సామాజిక సేవాలో ముందుండాలని వారు సూచించినట్లు తెలిపారు.

ఇంటర్‌లో స్పాట్ అడ్మిషన్లు

వంగూరు, జూలై 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కేజీబీవీ ఇంటర్ మొదటి సంవత్సరంలో ఖాళీ సీట్లకు మంగళవారం స్పాట్ అడ్మిషన్లు చేపడుతున్నట్లు ప్రత్యేక అధికారి కృష్ణవేణి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూప్‌లో 5, సీఈసీలో 25 సీట్లు బాలికలకు మాత్రమే ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు.

ఉప్పునుంతల: మండలంలోని కేజీబీవీలో సీఈసీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ ఇంగ్లిష్ మీడియంలో 25 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఎస్‌వో సైదా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పైపులైన్ లీకేజీతో తాగునీరు వృథా



రోడ్డుపై వృథాగా పారుతున్న నీరు

కల్వకుర్తి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు వైపున ఉన్న పార్కు వద్ద మిషన్ భగీరథ పైపులైన్ పగిలి తాగునీరు రోడ్డుపైకి పారుగుతుంది. నీరు వృథాగా పోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు తెలిపారు. మునిసిపల్ సిబ్బంది వెంటనే స్పందించి లీకేజీని అరికట్టి నీటి వృథాను ఆపాలని స్థానికులు కోరుతున్నారు.

అన్నదానానికి విరాళం

అచ్చంపేటటౌన్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ఉమామహేశ్వర క్షేత్రంలో అన్నదానం కోసం కల్వకుర్తి పట్టణానికి చెందిన మేడిమల్ల క్రాంతికుమార్ రూ.25,116 విరాళం సోమవారం అందజేశారు. వారు కుటుంబసభ్యులతో కలిసి ఆలయంలో ఈశ్వరుడికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, ఈవో శ్రీనివాస్‌రావు, అర్చకులు శాలువాతో సత్కరించారు.

సీఎం సూచనలు అమలు చేయాలి

» కలెక్టర్ బదావత్ సంతోష్



వీసీలో పాల్గొన్న కలెక్టర్, జిల్లా అధికారులు

నాగర్‌కర్నూల్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన సూచనలను జిల్లా స్థాయిలో అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదేశించారు. సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీసీలో అన్ని జిల్లాల కలెక్టర్లతో మాట్లాడారు. నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీసీ హాల్ నుంచి అదనపు కలెక్టర్ అమరేందర్, నీటిపారుదల సీఈ విజయ్, భాస్కర్‌రెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.. ఈ నెల 25 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు అన్ని నియోజకవర్గ స్థాయిలోని మండలాల్లో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులపై వైద్యారోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజన ప్రజలకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించి మందులు సరఫరా చేయాలని డీఎంహెచ్‌వోను ఆదేశించారు. జిల్లాలో కురుస్తున్న వర్షం నేపథ్యంలో వాటర్ వర్క్స్, విద్యుత్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని చెప్పారు. సమావేశంలో డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి నరసింహారావు, జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్‌రావు, డీపీవో లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కులాంతర వివాహ రక్షణ చట్టం తీసుకురావాలి

» కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్



జిల్లా కేంద్రంలో ఆందోళన చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

నాగర్‌కర్నూల్ టౌన్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): దళితులు కులాంతర వివాహం చేసుకుంటే హత్యలు, దాడులను నిరోధించడానికి కులాంతర వివాహాల రక్షణ చట్టం తీసుకురావాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుంపల్లి అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం కిషన్‌రావుపేటలో దళిత యువకుడు మల్లేష్ బీసీ సామాజిక వర్గానికి చెందిన యువతిని వివాహం చేసుకుంటే, దుర్మార్గంగా హత్య చేశారని పేర్కొన్నారు. హత్య చేసిన వారికి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ, రాజు, వెంకటయ్య, రాములు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

» అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ



ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేటటౌన్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): విధుల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వంశీకృష్ణ వైద్య సిబ్బందిని హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులను సమస్యలు అడిగితెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న వేళ ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. ఆగస్టు 6వ తేదీ నుంచి పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో 3వ మెగా సర్జికల్ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. నియోజకవర్గ ప్రాంత ప్రజలు తమ ఆరోగ్య సమస్యలు ఉంటే డాక్టర్ మహేష్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మల్లేష్, లోక్యానాయక్, లచ్చునాయక్ పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి కృషి

ఉప్పునుంతల: దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఆలయ చైర్మన్ నర్సింహరావు, ఈవో నరసింహ, సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

» సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాలనరసింహ



మాట్లాడుతున్న బాలనరసింహ

కందనూలు, జూలై 21 (ఆంధ్రజ్యోతి): సీపీఐ 100వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో ఆగస్టు 1, 2వ తేదీల్లో జరిగే జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాలనరసింహ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మణాచారి భవన్‌లో జిల్లా కౌన్సిల్ సమావేశం కే.ఏసయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టాక హామీలను అమలు చేయకుండా హిందూ, ముస్లిం మతాల మధ్య చిచ్చు పెడుతూ ప్రజాపాలనను గాలి కొదిలేసిందన్నారు. కార్యక్రమంలో ఆనంద్‌జీ, వార్ల వెంకటయ్య, కే.కేశవులుగౌడ్, టీ.నరసింహ, ఆర్.ఇందిరమ్మ, ఈర్ల చంద్రమౌళి, కొమ్ము భరత్, శివుడు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి: సీపీఐ జిల్లా మూడవ మహా సభలను పట్టణంలో నిర్వహిస్తున్నట్లు సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులిజాల పరశురాములు తెలిపారు. సోమవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ధార దాసు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కేసుల ఛేదనలో పూర్తిగా విచారించాలి: డీఎస్పీ

వంగూరు, జూలై 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోలీస్‌స్టేషన్‌ను సోమవారం డీఎస్పీ సైరెడ్డి వెంకట్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు కేసులకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. కేసుల ఛేదనలో పూర్తిగా దర్యాప్తు చేయాలని ఎస్‌ఐ మహేష్‌గౌడ్‌కు ఆదేశించారు, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

కృష్ణాష్టమి విశిష్టతపై ప్రచారం

పెద్దకొత్తపల్లి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని దేవునితిర్మలాపూర్ గ్రామంలో ధర్మ ప్రచారం నిర్వహించారు. పూర్వం శ్రీకృష్ణాష్టమి 11 రోజుల పాటు చేసేవారని, చివరగా చవితి రోజున ఊరేగింపు చేసిన గ్రామంలో ప్రకృతి వైపరీత్యాలు, రోగ బాధలు ప్రజలకు ఉండవని వారు పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ సత్యం, పుట్ట ఆంజనేయులు, పిల్లి వెంకటేష్, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

సభకు తరలిన మహిళలు, నాయకులు



మన్ననూరు నుంచి తరలివెళ్తున్న మహిళలు, నాయకులు

మన్ననూర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): అచ్చంపేట పట్టణంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి సంబురాల సభకు మన్ననూర్ నుంచి మహిళలు, కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. హన్మంత్‌రెడ్డి, సురేష్, రహీం, సత్యనారాయణ, రవి ప్రసాద్, రహెమాన్, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బల్మూరు: మండలంలోని పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో అచ్చంపేటకు వాహనాల్లో మహిళలు తరలివెళ్లారు.

చారకొండ: బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్‌గౌడ్, మండల అధ్యక్షుడు బాల్‌రాంగౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు అచ్చంపేటకు బయలుదేరారు. గ్యార లక్ష్మణ్, మహేందర్, అంజయ్య, గణేష్‌గౌడ్, శివ, సత్తార్, ప్రశాంత్‌నాయక్ తదితరులున్నారు.